దశ
నిజం.. నిర్భయంగా..

05
సోమవారం
29-12-2025
WWW.DASHANEWS.COM

సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు నర్సయ్యను సన్మానించిన బండారి

దశ, ఎల్లారెడ్డిపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నారాయణపురం సర్పంచ్ దోమ్మాటి నరసయ్య ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పదిమంది సర్పంచ్ లు బిజెపి పార్టీకీ చెందిన నలుగురు సర్పంచులు ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ల ఫోరంగా ఏర్పాటుచేసి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా దోమ్మాటి నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఫోరం ఏర్పాటు చేసుకున్నందుకు సర్పంచుల ఫోరం కు బండారి బాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ బాయి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,మాజీ ఎంపీటీసీ బాల కిషన్ గౌడ్, నాయకులు కదిరే శ్రీనివాస్ గౌడ్ ,చెట్కూరి బాలగౌడ్ ,షకీల్ , రామిండ్ల స్వామి లు తదితరులు ఉన్నారు.

యాదాద్రిలో తిరుప్పావై పూజలు

దశ, యాదగిరిగుట్ట: భగదనుభవము క్రొత్త దగుటచే ఈ వ్రతముయొక్క వైభవము తెలియక తానొక్కతియే తన భవనములో పరుండి వెలికిరాకయున్న ఒకముగ్ధను లేపుచున్నారు. ఆహారము నార్జించుకొనుటకై లేచి పక్షులు కలకలలాడుచు పోవుచున్నవి ఆపక్షులకు నాయకుడైన గరుత్మంతునకు స్వామియగు శ్రీమహావిష్ణువు ఆలయములో తెల్లని శంఖము పూరించుసమయమైనది సేవలకులు రండి అని పెద్దధ్వని చేయుచున్నది. ఆ ధ్వని వినుటలేదా ! ఓ పిల్లా !లెమ్ము, మేము ఎవరు లేపగా లేచితిమి అన్న సందేహము కలుగవచ్చును. పూతన స్తనము లందుండువిషము నారగించిన వాడును, అసురావేశము కలిగి చంప నుద్యమించిన కృతిమ శకటమును కీలూడునట్లు, పాలకై ఏడ్చి కాలుచాచి పొడిపొడి అడుగులనడిచిన వాడును, క్షీరసాగరమున చల్లని మెత్తని సుకుమారమైన శేషశయ్యపై లోకరక్షణచింతతో యోగనిద్రలో వున్న జగత్కారణ భూతుడునగు ఆ సర్వేశ్వరుని తమ హృదయముల పదిలపరుచుకొని మెల్లగా లేచుచున్న మునులను, యోగులను హరి హరి హరి యను చుండునపుడు వెడలిన పెద్దధ్వని మా హృదయములలో చొచ్చి, చల్లబరచి, మమ్ములను మేల్కొల్పినది నీవు కూడా లేచిరమ్ము.

అవతారిక:-

ఈవ్రతమునప్రధానముగాపొందవలసినఫలము భాగవత్సమాగమము. భగవత్సమాగమము అనెడి ఫలమును సాధించుటకు సాధనము కూడా ఆ సర్వేశ్వరుడే ! ఈ శ్రీ వ్రతము ఆచరించుటకు భగవత్సమాగమము పొందవలెనన్న కోరిక కలవారు అందరు అర్హులే. అని మొదటిరోజున అందరకు తెలియచేసిరి. సర్వేశ్వరుడే ఉపాయము, ఫలము అని నమ్మి భగవత్ప్రాప్తినే కాంక్షించు వారు ఎవరైనను ఈ వ్రతమునుఆచరించవచ్చునుపరిపూర్ణ మగు అనురాగముతో ఈవ్రత సమయమున చేయదగిన కృత్యములు ఇట్టివి అని వివరించుట జరిగింది. ఈవ్రతమునకు పదిరోజుల ముందుగ ... పదిమంది గోపికలను మేల్కొలిపి, వారితో కలిసి వ్రతమునకు సాగుదురు.

అవతారిక:

ధనుర్మాస వ్రతంలో చేయవలసినది, పొందవలసినది, దానికి తగు యోగ్యత మొదలైనవాటిని గురించి మొదటి ఐదు పాశురాలలోను వివరించింది

6 వ రోజు - స్థితప్రజ్ఞ దశ

ఈ రోజు నుండి మన ఆండాళ్ తల్లి ఒక్కొక్క ఇంటికి వెళ్ళి ఒక్కొక్క గోపబాలికలను లేపడం ప్రారంభిస్తుంది. మనకో సందేహం రావచ్చు. శ్రీకృష్ణ ప్రేమ అందరికీ సమానమైనప్పుడు కొందరికేమో నిద్ర పట్టడంలేదు, వెంటనే శ్రీకృష్ణుని దగ్గరికి వెళ్ళాలని అనిపిస్తుంటే మరి కొందరెలా నిద్ర పోతున్నారని మనకు అనిపించవచ్చు.

ఇక్కడ ఒక రహస్యం ఉంది. భగవంతుని గుణాలు,ప్రేమ అనేవి ఒక మత్తు మందులాంటివి. అలాగే భగవంతుని గుణాలు ఒక్కొక్కరిపై ఒక్కోలా పనిచేసి కొందరికి నిద్రమత్తులో ఉంచేట్లు చేసాయే తప్ప వారికి శ్రీకృష్ణ ప్రేమ తక్కువని కాదు అని గమనించాలి. పైగా వారు సాత్విక నిద్రలో ఉన్నారు, మన నిద్ర లాంటి తామసిక నిద్ర కాదు అని గుర్తించాలి.

శ్రీకృష్ణ పరమాత్మ రెండో అధ్యాయమంలో స్థితప్రజ్ఞుల గురించి చెప్పాడు. వారు ఎలా ఉంటారంటే అందరూ మేల్కొనే వద్ద వారు పడుకొని ఉంటారు,అందరు పడుకొనే వద్ద వారు మెలుకువగా ఉంటారు. సామన్యులు శారీరక సుఖాలలో మెలుకువై ఉంటారు.

మరి ఏ జ్ఞానం లేకుండా ఉన్నది దేనిలో అంటే లోపల ఉండే మన విషయంలో, వెనకల ఉండి నడిపే వాడి విషయంలో జ్ఞానం శూన్యం. ప్రాపంచిక విషయాల్లో చాలా జ్ఞానం కల్గి ఉంటారు. మరి జ్ఞానులేమో ప్రాపంచిక విషయాలు అంతగా పట్టించు కోకుండా, భగవంతుని విషయంలో జాగరూపులై ఉంటారు. ఆలోపల ఉండే గోపికలూ అట్లాంటివారే. అందుకే మనం వాళ్ళను మన తోడుపెట్టుకొని భగవంతుని దగ్గరకు వెలితే తప్ప భగవంతుడు మనకేసి చూడడు. అలా భగవంతుని విషయంలో నిమగ్నమై ఉన్న ఒక పది మంది గోపికలను లేపుతూ భగవత్ జ్ఞాన దశల్లోని ఒక్కొక్క స్థితిని మనకు చూపిస్తూ మన ఆండాళ్ తల్లి మనకున్న పొరల్ని తొలగిస్తుంది. అప్పుడు మనకు భగవంతుని అనుగ్రహాన్ని పొందే యోగ్యత సంప్రాప్తిస్తుంది. ఈ రోజు లేపే గోపబాలిక ఒక చిన్ని పిల్ల. చిన్నపిల్లలు మనసులో చేతల్లో ఒకేరకమైన భావం కల్గి ఉంటారు.

—— కాండూరి వేంకటాచార్యులు
ప్రధాన అర్చకులు

ఉపాధి హామీ చట్టానికి మోడీ తూట్లు

- కాంగ్రెస్ నేతల విమర్శ
- కొత్తగూడెంలో నిరసన ప్రదర్శన మానవహారం

దశ, భద్రాద్రి కొత్తగూడెం: ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తూట్లు పడుతుందని జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చట్టంలో మార్పులు చేసి జాతిపిత గాంధీ పేరును తొలగించి పేదల కడుపు కొట్టాలని చూస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం త్రీ టౌన్ సెంటర్లో నిరసన ప్రదర్శన మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి, నాగ సీతారాములు, జేబీ బాలసౌరి, ఏనుగుల అర్జున్ రావు, చీకటి కార్తీక్, పౌలు, పట్టణ నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్, రావి రాంబాబు, మేరెడ్డి జనార్దన్ రెడ్డి బాల పాసి, పరమేష్, యాదవ్ పాల సత్యనారాయణ రెడ్డి, తలుగు అనిల్, ఆకుల సుధాకర్, సుందర్లాల్ కోరి, రాజేష్, జూనీ పాషా, మాధవ్,రాజేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకులు గడిపల్లి కవిత, రాజ్యలక్ష్మి, వాణి రెడ్డి, జోగు రమాదేవి, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

దశ, నడిగూడెం: మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సాలె పిచ్చయ్య కు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పంటుకొని 350 గడ్డిమోపులుపూర్తిగా దగ్ధమైంది. కోదాడ అగ్నిమాపక దళము వారు మంటలను ఆర్పటముతో పెద్ద ప్రమాదం తప్పింది. కాలిపోయిన గడ్డి మోపుల విలువ 30 వెలవరకు ఉంటుంది అని యజమాని తెలియచేశారు.

జనవరి 18న ఖమ్మంలో జరుగు సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.

దశ, సూర్యాపేట ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరుగు భారీ ర్యాలీ, బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో స్థాపించబడిందని సంపూర్ణ స్వసంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసి జైలు జీవితాలు గడిపి చిత్ర హింసలకు గురై పోరాడిన సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజాసంఘాలు నిర్మించి వారి హక్కుల సాధన కోసం అగ్ర భాగాన ప్రజా ఉద్యమాలు నిర్వహించి నాటి నుండి నేటి ప్రత్యేక తెలంగాణ వరకు పోరాడిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీ అని వారు గుర్తు చేశారు. ఈ శత జయంతి ఉత్సవాల మహాసభలను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈనెల 30న జిల్లా కౌన్సిల్ సమావేశం సూర్యాపేటలోని కిరాణా అండ్ ఫ్యాన్స్ మర్చంట్స్ అసోసియేషన్ లో జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ పాల్గొంటారని తెలియజేశారు. జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుండి విజయం సాధించిన ఆరుగురు సర్పంచులు ఇద్దరు ఉపసర్పంచు, 40 మంది వార్డు మెంబర్లకు ఘన సన్మానం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, నాయకులు చామల అశోక్ కుమార్, పెండ్ర కృష్ణ, దేశ గాని హేమలత, విజయ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీ బీ జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాల్సిందే

- సర్పంచులు : బూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్

దశ, నడిగూడెం: బిజెపి కేంద్ర ప్రభుత్వం వీ బీ జి రామ్ జి పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి,నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ళ నర్సిరెడ్డి అధ్యక్షతన ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో సోనియాగాంధీ సారధ్యంలో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఏర్పడిన ప్రభుత్వం హయంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు పట్టణాలకు వలస పోకుండా తీసుకొచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించకుండా కావాలనే పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేరు మార్చటం జాతిపిత మహాత్మా గాంధీని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవమానపరుస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. వారు తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్ దున్నా లింగయ్య, నాగవరపు రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్,, షేక్ నాజీయా రియాజ్, గుండు విజయ రామారావు, పల్లపు శ్రీనివాస్, కాసాని శివకృష్ణ,పాతకోట్ల రాము,షేక్ మౌలానా, జలాలుద్దీన్,శ్రీరాముల శ్రీనివాస్, పాలకి రవి, పాండవ నరసయ్య, తరుణ్ రెడ్డి,నక్క సతీష్ దున్న దినేష్,దున్న శ్రీను, మన్నేం సత్యనారాయణ రెడ్డి, అరవింద్, బాలేమియా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహణ

దశ, తెల్లాపూర్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జాతరలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని.. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జివిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు.

కోటమర్తి జెడ్పీహెచ్ఎస్‌లో జ్ఞాపకాల -పందిరి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 26 ఏళ్ల తర్వాత ఒక్కటైన 1998-99 పదో తరగతి బ్యాచ్
- గురువులకు ఘన సత్కారం.. చిన్ననాటి స్నేహితుల ఆత్మీయ ఆలింగనం

దశ, అడ్డగూడూరు: బాల్య స్నేహం చిరకాలం గుర్తుండిపోయేది. అక్షరాల సాక్షిగా మొదలైన ఆ అనుబంధం మళ్ళీ 26ఏళ్ల తర్వాత కలుసుకునేలా చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. 1998 99 విద్యా సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా కలిసి 'ఆత్మీయ సమ్మేళనాన్ని' అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు.

గురుశిష్యుల బంధం అమోఘం

పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల ఉన్నత స్థితిలో గురువుల పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు. అనంతరం తమ గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతలు చాటుకున్నారు.

గుర్తుకొస్తున్నాయి.. చిన్ననాటి స్మృతులు

పాఠశాల గదులు, ఆటస్థలం సాక్షిగా గడిపిన క్షణాలను పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం కలిసి భోజనం చేస్తూ పాత రోజులను తలచుకొని భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తామని, పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, 199899 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పేరు మార్చడం దుర్మార్గం

- పేదలకు ఉపాధిని దూరం చేసేచర్యల్లో పేరు మార్చడం సరికాదు
- కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో ఇలాటి చట్టం తేవడం పేదలకు అన్యాయం
- డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,సర్పంచ్ గునిగంటి కమలాకర్

దశ,మహబూబాబాద్: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా పెట్టుబడిదారులు అదానీ, అంబానీలకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు చేస్తూ పేదలకు ఉపాధిని దూరం చేసే చర్యల్లో భాగంగా పేరు మార్చడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండ్రాజుపల్లి గ్రామ సర్పంచ్,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు, దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను కేటాయించకుండా రాష్ట్రాలకు 40 శాతం నిధులు కేటాయించాలని చెప్పడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి తేటతెల్లమైందన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదలు, కూలీలు ఇప్పటికే పనులు దొరకక వలసలు పోతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరితో ఇలాంటి చట్టం తేవడం పేదలకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు,ఈ నిరసన కార్యక్రమంలో ఉప సర్పంచ్ శైలజ,మాజీ సర్పంచ్ పట్ల గంగన్న,వార్డు సభ్యులు,మమత,ఎల్లమ్మ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మూల రంజిత్ రెడ్డి,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.